స్ట్రీట్‌లైట్స్ మరమ్మతులకు ప్రణాళికలు : రొనాల్డ్ రోస్

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): వీధి దీపాల నిర్వహణలో ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని, సమస్యను సమర్థవంతంగా పరిష్కరించేందుకు ప్రణాళికలను సిద్ధం చేయాలని జీహెచ్‌ఎంసీ కమిషనర్ రొనాల్డ్ రోస్ ఏజెన్సీలను ఆదేశించారు. సీడీఎంఏ కార్యాలయంలో గురువారం ఈఈఎస్ఎల్ ఏజెన్సీ అధికారులతో వీధిదీపాల నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. వీధిదీపాల మరమ్మతులను వెంటనే చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వీధి దీపాల నిర్వహణలో ఆరోపణలు, ఫిర్యాదులు వస్తే ఉపేక్షించమని కమిషనర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏజెన్సీ ప్రతినిధులు ఇంజనీర్ చీఫ్ జియాఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య రంగంలో పెరగనున్న ఏఐ వినియోగం


జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న వక్తలు

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): రోగ నిర్ధారణ, చికిత్సల కోసం వైద్యరంగంలో కృత్రిమ మేధ (ఏఐ) వినియోగం నానాటికి పెరుగుతోందని ఏఐజీ ఆస్పత్రుల ఫౌండర్ చైర్మన్ డాక్టర్ డి.నాగేశ్వర్‌రెడ్డి అన్నారు. బయాలజీ, బయోటెక్నాలజీ, బయో ఇన్ఫర్మేటిక్స్ రంగంలో కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించడంలో భాగంగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ(హెచ్‌సీయూ)లో గురువారం ప్రారంభమైన బయో అన్వేషణ 2024 సదస్సుకు ఆయన హాజరై మాట్లాడారు. వైద్యరంగంలో ఏఐ వినియోగం కారణంగా రానున్న ఐదేళ్లలో పెను మార్పులు చోటు చేసుకుంటాయని తెలిపారు. కార్యక్రమంలో మినిస్ట్రీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ సెక్రటరీ డాక్టర్ రాజేష్ ఎస్ గోఖలే, వర్సిటీ వీసీ ప్రొఫెసర్ బీజేరావు, హెచ్‌సీయూ డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ హెడ్ ప్రొఫెసర్ జేఎస్ఎస్ ప్రకాష్‌తోపాటు, పరిశోధక విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

బసవతారకం ఆస్పత్రిలో 'యాక్ట్' క్లినిక్


'యాక్ట్' క్లినిక్‌ను ప్రారంభిస్తున్న డాక్టర్ పూర్ణ కుర్కురే తదితరులు

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): కేన్సర్ వ్యాధిని జయించిన సర్వైవర్స్ మున్ముందు ఇబ్బందులు ఎదుర్కోకుండా జీవితాన్ని సాఫీగా గడపడానికి యాక్ట్ (ఆఫ్టర్ కాంప్లిషన్ ఆఫ్ థెరపీ) క్లినిక్‌ను బసవతారకం ఇండో అమెరికన్ కేన్సర్ ఆస్పత్రి, రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇంటర్నేషనల్ చైల్డ్ హుడ్ కేన్సర్ డే సందర్భంగా గురువారం ఇండియన్ కేన్సర్ సొసైటీ జాయింట్ మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ పూర్ణ కుర్కురే ఈ క్లినిక్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైద్యరంగంలో ఆధునిక శాస్త్రీయ, సాంకేతిక విజ్ఞానం కారణంగా ఇప్పుడు కేన్సర్‌ను జయించిన వారి సంఖ్య పెరుగుతున్నదన్నారు. ఆస్పత్రి సీఈవో డాక్టర్ కె.కృష్ణయ్య మాట్లాడుతూ చికిత్స పూర్తి అయిన తర్వాత సాధారణ జీవనాన్ని సాగించడానికి అవసరమైన సలహాలు, సూచనలు, ఇతరత్రా ఇబ్బందులను దూరం చేయడానికి ఈ క్లినిక్ ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో సీనియర్ వైద్యులు ఎంవీటీ కృష్ణమోహన్, డాక్టర్ సెంథిల్ రాజప్ప, కల్పనా రఘునాథ్, వీరేంద్ర పాటిల్, పల్లవి తదితరులు పాల్గొన్నారు.

కాంటినెంటల్ ఆస్పత్రిలో..


సెమినార్‌లో పాల్గొన్న వైద్యులు

రాయదుర్గం, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): కేన్సర్ ఇమ్యూనో థెరపీ అపోహలను తొలగించడమే లక్ష్యంగా కాంటినెంటల్ ఆస్పత్రి పనిచేస్తుందని మెడికల్ ఆంకాలజిస్టు డాక్టర్ ఏవీఎస్ సురేష్ తెలిపారు. గచ్చిబౌలిలోని కాంటినెంటల్ ఆస్పత్రిలో గురువారం ఇమ్యూనో ఆంకాలజీలో అడ్వాన్స్ ఇంటరాక్టివ్ సెషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా మసాచ్‌సెట్స్ జనరల్ ఆస్పత్రి కేన్సర్ సెంటర్ క్లినికల్ డైరెక్టర్, హార్వర్డ్ మెడికల్ స్కూల్‌లో ప్రొఫెసర్ డాక్టర్ కీత్‌ఫ్లాహెర్టీ మాట్లాడుతూ మిలనామ చికిత్స గురించి వివరించారు. ఈ సెమినార్‌లో ఇమ్యూనో థెరపీలో, క్లినికల్ డెవలప్‌మెంట్‌లో గుర్తింపు పొందిన డాక్టర్ రమీఇబ్రహీం, సీనియర్ అంకాలజిస్టు డాక్టర్ జగన్నాథ్, డాక్టర్ గురు ఎన్ రెడ్డి విశిష్ట పాల్గొన్నారు.

చిన్నారులపై లైంగిక వేధింపుల చిత్రాలు...

- సోషల్ మీడియాలో వైరల్ చేసిన యువకుడి అరెస్ట్


నిందితుడు జెమ్‌షెడ్

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): చిన్నారులపై లైంగికదాడులకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు, ఇతర నిషేధిత సమాచారాన్ని ఫేస్‌బుక్, ఇతర సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్న వ్యక్తిని సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. సిటీ క్రైమ్స్ అండ్ సిట్ జాయింట్ సీపీ ఏవీ.రంగనాథ్ వివరాలు వెల్లడించారు. పశ్చిమబెంగాల్‌కు చెందిన ఎస్‌కె.జమ్‌షెడ్ చిన్నారులపై లైంగిక దాడులకు సంబంధించిన సమాచారాన్ని సోషల్ మీడియాలో వ్యాప్తి చేస్తున్నట్లు సీబీడీ పోలీసులు గుర్తించారని తెలిపారు. తన పర్యవేక్షణలో డీసీపీ కవిత, ఏసీపీ శివమారుతి, ఇన్‌స్పెక్టర్ నరేష్ బృందం సాంకేతిక ఆధారాలు సేకరించి నిందితుడ్ని గుర్తించినట్లు తెలిపారు. పోలీస్ బృందం పశ్చిమబెంగాల్‌కు వెళ్లి నిందితుడ్ని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు.

10 శాతం కమీషన్‌పై.. సైబర్ నేరగాళ్లకు బ్యాంకు అకౌంట్లు..

- చెన్నైకి చెందిన సైబర్ కిలేడీ ఆటకట్టించిన పోలీసులు

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): 10 శాతం కమీషన్ తీసుకుంటూ.. సైబర్ నేరగాళ్లకు బ్యాంకు ఖాతాలు సమకూర్చుతూ.. అమాయకులను మోసం చేస్తున్న సైబర్ కిలేడీని సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. సైబర్ క్రైమ్ జాయింట్ సీపీ తెలిపిన వివరాల ప్రకారం.. నగరానికి చెందిన బాధితుడు సైబర్ నేరగాళ్ల వలకు చిక్కి ఇన్వెస్ట్‌మెంట్ పేరుతో రూ. 5.84లక్షలు పోగొట్టుకున్నాడు. దాంతో సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. రంగంలోకి దిగిన ఇన్‌స్పెక్టర్ నరేష్ టీమ్.. టెక్నికల్ ఎవిడెన్స్ సేకరించగా.. చెన్నైకి చెందిన ఒక బ్యాంకు ఖాతాలో బాధితుని డబ్బు జమయినట్లు గుర్తించారు. చెన్నైకి వెళ్లిన టీమ్ బ్యాంకు ఖాతా ఉన్న అడ్రస్‌లో ఆరా తీయగా.. సైబర్ నేరగాళ్లతో చేతులు కలిపిన ఒక మహిళ తన పేరుతో బ్యాంకు ఖాతాలు తీసి 10 శాతం కమీషన్‌తో సైబర్ నేరగాళ్లకు అద్దెకు ఇస్తున్నట్లు తెలిసింది. టెలీగ్రామ్‌లో పరిచయం అయిన ఒక మహిళ ఆదేశాలతో ఇలాంటి మోసపూరితమైన పనులు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించి ఆమెను అరెస్టు చేసి నగరానికి తీసుకొచ్చి కటకటాల్లోకి నెట్టారు.

సమతామూర్తి చిట్‌ఫండ్ కేసులో కీలక సూత్రధారి అరెస్ట్

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): చిట్టీల పేరుతో ప్రజలను మోసం చేసిన సమతామూర్తి చిట్‌ఫండ్ కేసులో కీలక నిందితుడు సంస్థ అదనపు డైరెక్టర్ క్యాతం గణేష్(44)ను సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగం అధికారులు అరెస్ట్ చేశారు. ఇల్పుల శ్రీనివాస్, అతడి కుమారుడు రాకేష్ వర్మ సమతామూర్తి చిట్‌ఫండ్‌ను ప్రారంభించారు. గతంలో చిట్‌ఫండ్ మోసాలు చేసిన క్యాతం గణేష్ అదనపు డైరెక్టర్‌గా ఇందులో చేరాడు. మోసపూరిత వాగ్దానాలతో 110మంది నుంచి రూ. 1.30 కోట్లు వసూలు చేసి బోర్డు తిప్పేశారు. వీరిపై పలువురు ఫిర్యాదు చేయడంతో విచారణ చేపట్టిన సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగం అధికారులు క్యాతం గణేష్‌ను గురువారం అరెస్ట్ చేశారు.

భూ వివాదం.. లాయర్, ఎమ్మెల్యేపై కేసు

(3వ పేజీ తరువాయి)

మ్యానేజ్ చేయాలని, అందుకు రూ. 10కోట్ల వరకు ఖర్చు అవుతుందని నమ్మబలికాడు. దాంతో సంఘం సభ్యులంతా డబ్బులు పోగేసి రూ. 7 కోట్లు వెంకటరమణకు ఇచ్చారు. ఇక మనం కేసు గెలిచినట్లేనని, మీరు స్వీట్లు పంచుకోవడానికి సిద్ధంగా ఉండాలని బాధితులను నమ్మించాడు. కానీ, అడ్వొకేట్ ఏనాడూ కేసును సీరియస్‌గా తీసుకోలేదు. అనుమానంతో అడ్వొకేట్ తీరుపై ఆరా తీయగా, ప్రత్యర్థుల నుంచి రూ.25 కోట్లు తీసుకొని వారికి సహకరిస్తున్నట్లు బాధితులు గుర్తించారు. తమ డబ్బు తిరిగి ఇవ్వాలని అతడిపై ఒత్తిడి చేశారు. రూ. కోటి తిరిగి ఇచ్చిన వెంకటరమణ మిగిలిన డబ్బులు ఇవ్వకుండా వారిని వేధిస్తున్నాడు. మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాలను సంప్రదించి సంఘం నాయకుల నుంచి తనను బయటపడేయాలని మొరపెట్టుకున్నాడు. ఎమ్మెల్యే, అయన అనుచరులు సంఘం నాయకులపై బెదిరింపులకు పాల్పడుతున్నారు. దాంతో వేదుల వెంకటరమణ, ఎమ్మెల్యే బలాల నుంచి తమ సంఘానికి, తమ కుటుంబాలకు ప్రాణహాని ఉందని బాధితులు సీసీఎస్ పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు న్యాయవాది, మలక్‌పేట ఎమ్మెల్యేపై కేసు నమోదు చేశారు.


సంత్‌సేవాలాల్ జయంతిని పురస్కరించుకొని నందినగర్‌లో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే దానం నాగేందర్


బంజారాభవన్‌లో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీతో టీపీసీసీ కార్యదర్శి విజయారెడ్డి, కాంగ్రెస్ నాయకుడు మోహన్‌యాదవ్


సంత్‌సేవాలాల్ మహరాజ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బంజారా నాయకులు

ఘనంగా సంత్‌సేవాలాల్ జయంతి

సంత్‌సేవాలాల్ జయంతిని ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, సనత్‌నగర్ నియోజకవర్గాల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. బంజారాహిల్స్‌లోని బంజారాభవన్‌లో పెద్ద ఎత్తున గిరిజనులు సంప్రదాయ దుస్తులతో వచ్చి సందడి చేశారు. బంజారాహిల్స్, ఎర్రగడ్డ, యూసుఫ్‌గూడ, బోరబండ, అమీర్‌పేట తదితర ప్రాంతాల్లో వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ, టీపీసీసీ కార్యదర్శి పి.విజయారెడ్డి, ఎమ్మెల్యే దానం నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

బంజారాహిల్స్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): బంజారాల ఆరాధ్య దైవం సంత్‌సేవాలాల్ జయంతిని ఘనంగా నిర్వహించారు. బంజారాహిల్స్ బంజారాభవన్‌లో పెద్ద యెత్తున గిరిజనులు సంప్రదాయ దుస్తులతో వచ్చి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ఎటు చూసినా లంబాడీల నృత్యాలు కనిపించాయి. కాంగ్రెస్ మంత్రులతో ఫొటోలు దిగేందుకు గిరిజనులు ఉత్సాహపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీతోపాటు టీపీసీసీ కార్యదర్శి పి.విజయారెడ్డి, కాంగ్రెస్ నాయకుడు మోహన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. బంజారాహిల్స్‌రోడ్డు నెంబర్ 14 నందినగర్‌లో జరిగిన వేడుకల్లో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బి.భారతీనాయక్, బీఆర్ఎస్ నాయకులు రాములు చౌహాన్ పాల్గొన్నారు.

దేశం గర్వించదగ్గ ఆధ్యాత్మికవేత్త..

ఎర్రగడ్డ: యావత్ భారతదేశం గర్వించదగ్గ ఆధ్యాత్మికవేత్త సంత్ సేవాలాల్ మహరాజ్ అని బంజారా నాయకులు కొనియాడారు. సంతు సేవాలాల్ మహరాజ్ జయంతిని పురస్కరించుకుని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్టీ విభాగం రాష్ట్ర కో ఆర్డినేటర్ రమేష్ నాయక్ ఆధ్వర్యంలో పలువురు బంజారా నాయకులు సంత్ సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంతు సేవాలాల్ మహరాజ్ బంజారాల ఆరాధ్య దైవంగా పూజింపబడతారని అన్నారు. సమాజానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఓబీసీ విభాగం రాష్ట్ర చైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ, బంజారా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

- **అమీర్‌పేట:** సంత్ సేవాలాల్ మహరాజ్ గొప్ప ఆధ్యాత్మిక వేత్త అని వినియోగదారుల హక్కుల ప్రొటెక్షన్ ఫోరం జాతీయ కార్యదర్శి డాక్టర్ పీవీ.రవిశేఖర్‌రెడ్డి అన్నారు. గురువారం సంత్ సేవాలాల్ జయంతి సందర్భంగా బాపునగర్‌లోని సేవాలాల్ ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు చేశారు.


సేవాలాల్ జయంతిలో మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్

- **బోరబండ:** సద్గురు సంత్ మహారాజా శ్రీసేవాలాల్ సంఘ సంస్కర్తని, బంజారాల ఆరాధ్య దైవమని, ప్రకృతి ప్రేమికుడితోపాటు ఆధ్యాత్మిక గురువు అని మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్ అన్నారు. గురువారం సైట్-3లో జరిగిన సేవాలాల్ జయంతిలో ఆయన పాల్గొని పూలమాల వేశారు. బంజారాలను ఇందిరమ్మ రాజ్యాంలోనే ఎస్టీలుగా గుర్తించారన్నారు. ఈ కార్యక్రమంలో గోవింద్, రమేష్ నాయక్, రంగా నాయక్, బంజారా మహిళలు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో వేడుకలు

యూసుఫ్‌గూడ: రహ్మత్‌నగర్ డివిజన్ ఎస్పీఆర్‌హిల్స్‌లోని మొర్యామాయాడి సత్‌గురు సేవాలాల్ మహరాజ్ దేవాలయం ప్రథమ వార్షికోత్సవాన్ని, సేవాలాల్ మహరాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో రహ్మత్‌నగర్ కార్పొరేటర్ సీఎన్.రెడ్డి ప్రత్యేక పూజలు చేసి, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం బంజారాలు దేవాలయం నుంచి శ్రీరామ్‌నగర్, మోతీనగర్, బోరబండ మీదుగా ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజునాయక్, రమేష్ నాయక్, జయేందర్ నాయక్, బస్యనాయక్, నందు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్ నిధులు విడుదల చేయాలి

అసెంబ్లీలో ఎమ్మెల్యే దానం నాగేందర్

ఖైరతాబాద్, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): ఖైరతాబాద్ ఐమాక్స్ ఎదురుగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణమెప్పుడు అనే శీర్షికన ఇటీవలే 'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన కథనానికి ఎమ్మెల్యే దానం నాగేందర్ స్పందించారు. గురువారం రాష్ట్ర అసెంబ్లీలో ఈ విషయాన్ని లేవనెత్తి మంజూరైన నిధులను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అసెంబ్లీలో దానం నాగేందర్ మాట్లాడుతూ అన్ని హంగులతో మల్టీ పర్పస్ ఫంక్షన్‌హాల్ నిర్మించేందుకు గత ప్రభుత్వం రూ.16 కోట్లను మంజూరు చేసిందన్నారు. స్థలం హెచ్‌ఎండీఏ నుంచి జీహెచ్‌ఎంసీకి బదిలీ చేయాలంటూ ప్రభుత్వానికి వినతి ఇచ్చామని ఆయన తెలిపారు. స్థానిక పేద, మధ్య తరగతి ప్రజలకు ఉపయోగకరంగా ఉండే ఈ ఫంక్షన్ హాల్ పనులను త్వరితగతిన ప్రారంభించాలని ఆయన నగర ఇన్‌చార్జి మంత్రిని కోరారు. అదేవిధంగా నెక్లెస్‌రోడ్ ఈద్గా వద్ద, పీపుల్స్ ప్లాజా వద్ద వ్యర్థాలను డంప్ చేస్తున్నారని దానిని ఆపేలా చేయాలని కోరారు. కింగ్‌కోఠి షేర్‌గేట్ ప్రధానరహదారిలో డ్రైనేజీలు పొంగి పొర్లుతూ చాలా ఇబ్బందికరంగా ఉన్నదని, ఇక్కడ వెంటనే కొత్త డ్రైనేజీ పైప్‌లైన్ పనులు ప్రారంభించాలని దానం కోరారు.

ప్రమాదంలో ప్రజాస్వామ్యం : హరగోపాల్

25, 26 తేదీల్లో అఖిల భారత విద్యార్థుల సదస్సు


అఖిల భారత విద్యార్థుల సదస్సు పోస్టరును ఆవిష్కరిస్తున్న ప్రొఫెసర్లు హరగోపాల్, అన్వర్ ఖాన్, గాదె ఇన్నయ్య, ఆజాద్, రమేశ్ బాబు, తదితరులు

పంజాగుట్ట, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందని భారత బచావో సంస్థ ముఖ్య సలహాదారు ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికే తమ సంస్థ పనిచేస్తోందన్నారు. దేశంలో నూతన విద్యావిధానం -2020 రద్దు చేయాలన్నారు. క్యాంపస్ ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, విశ్వవిద్యాలయాలలో బోధన, బోధనేతర ఖాళీలను భర్తీ చేయాలన్నారు. ఉమ్మడి శాస్త్రీయ విద్యా విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఈ డిమాండ్లతో ఈ నెల 25, 26 తేదీలలో బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అఖిల భారత విద్యార్థుల సదస్సును నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సదస్సు ఆహ్వాన సంఘం చైర్మన్ ప్రొఫెసర్ అన్వర్‌ఖాన్, సంస్థ ప్రతినిధులు గాదె ఇన్నయ్య రామగిరి ప్రకాష్, ఆజాద్, రమేష్ బాబు, తదితరులతో కలిసి సదస్సు పోస్టరును ఆయన ఆవిష్కరించారు. అభివృద్ధి చెందిన అమెరికా లాంటి దేశంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో 98 శాతం పాఠశాలలను నిర్వహిస్తున్నారన్నారు. అక్కడ ప్రైవేటు విద్య ఉండదన్నారు. భారతదేశంలో డబ్బులు ఉన్న పిల్లలకు ఓ చదువు, డబ్బులు లేని పిల్లలకు మరొక విధమైన చదువు, ఇదేనా జాతీయ విద్యావిధానం అన్నారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో భారత్ బచావో సంస్థ చైర్మన్ ప్రొఫెసర్ మనోరంజన్ మహంతి, జస్టిస్ కోల్సె పాటిల్, ప్రొఫెసర్లు రాంపునియాని, లక్ష్మీనారాయణ, పద్మజా షా, అనితా రాంపాల్, పీఎల్ విశ్వేశ్వర్ రావు, ఐ.తిరుమలి, ఆంధ్రజ్యోతి సంపాదకులు కె.శ్రీనివాస్, ఎస్డీఎఫ్ అధ్యక్షుడు ఆకునూరి మురళి, తదితరులు పాల్గొంటారన్నారు. ఈ సమావేశంలో సంస్థ సభ్యులు ప్రభాకర్, శ్రావణ్, సనత్ జైసూర్య, ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు

12 శాతం రిజర్వేషన్ల కోసం మాదిగల జోడోయాత్ర


21 నుంచి 29 వరకు ఉమ్మడి పది జిల్లాల్లో..


మాట్లాడుతున్న మాదిగ జేఏసీ వ్యవస్థాపకుడు డాక్టర్ పిడమర్తి రవి

పంజాగుట్ట, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): కేంద్రంలో తాము అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి బీజేపీ, ప్రధాని నరేంద్రమోదీ మాదిగలను మోసం చేశారని మాదిగ జేఏసీ వ్యవస్థాపకుడు డాక్టర్ పిడమర్తి రవి ఆరోపించారు. రాష్ట్రంలో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ సాధన కోసం ఈనెల 21 నుంచి 29 వరకు ఉమ్మడి 10 జిల్లా కేంద్రాలలో తొలివిడతగా మాదిగల జోడోయాత్రను నిర్వహిస్తున్నామన్నారు. గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివిధ సంఘాల నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. ఈ నెల 21న అమీర్‌పేటలో మాదిగల జోడోయాత్ర ప్రారంభమై, 22, 23, 26, 28, 29 తేదీల్లో ఉమ్మడి పది జిల్లా కేంద్రాల్లో నిర్వహిస్తున్నామన్నారు. 29న వరంగల్ జిల్లాలో మొదటి విడత మాదిగల జోడోయాత్ర ముగింపు ఉంటుందన్నారు. వంద రోజుల్లో వర్గీకరణ అని హామీ ఇచ్చిన ప్రధాని మోదీ దానిని విస్మరించారన్నారు. 30 సంవత్సరాల మాదిగ ఉద్యమాన్ని అపహాస్యం చేసిన బీజేపీని రాష్ట్రంలోని 17 పార్లమెంట్ నియోజకవర్గాలలో ఓడించడమే తమ లక్ష్యమన్నారు. రాష్ట్రంలో మాదిగల పంతం- బీజేపీ అంతం అనే నినాదంతో ముందుకు వెళ్తామన్నారు. ఈ సమావేశంలో వివిధ దళిత, మాదిగ సంఘాల నాయకులు బి.బాబురావు, గడ్డ యాదయ్య, గజ్జల మల్లికార్జున్, నర్సింగరావు, బొర్రెల్లి సురేష్, సురేందర్ సన్నీ, మొగులయ్య కరణ్, గోపాలకృష్ణ, బుర్ర సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మొదటి అడుగు కష్టమే కానీ.. మొదలు పెట్టండి

- డిజైన్ ఇన్‌ఫ్లూయెన్సర్‌లు రిధి ఖోస్లా జలన్, కరిష్మా మెహతా



మాట్లాడుతున్న రిధి ఖోస్లా జలన్, కరిష్మా మెహతా, వైఎఫ్ఎల్ఓ చైర్‌పర్సన్ ఆర్తిషా

హైదరాబాద్‌సిటీ, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): ఏదైనా సాధించాలనే ప్రయత్నంతో పాటు ప్రారంభం కూడా చేయాలని రచయిత, ఫొటోగ్రాఫర్ కరిష్మా మెహతా, డిజైన్, ఇన్‌ఫ్లూయన్సర్ రిద్ధి ఖోస్లా జలాన్‌లు అన్నారు. యంగ్ ఫిక్కీ లేడీస్ ఆధ్వర్యంలో ఐటీసీ కాకతీయ హోటల్‌లో గురువారం ఏర్పాటు చేసిన 'డిజైన్ యువర్ స్టోరీ' కార్యక్రమంలో తమ అనుభవాలను పంచుకున్నారు. సమకాలీకులతో పోటీ పడేకన్నా పరస్పరం సహకరించుకోవడం మంచిదన్న అభిప్రాయం వ్యక్తం చేశారు.


వెంకటగిరి వీరాంజనేయ స్వామి దేవాలయంలోని సాయిబాబా ఆలయానికి వెండి పాదుకలు, శఠగోపం, వెండి పళ్లెం అందిస్తున్న బీజేపీ నాయకుడు బడుగు సతీష్, మల్లీశ్వరి దంపతులు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఎం.నర్సింగరావు, ఎ.శ్రీశైలం యాదవ్, బరిగెల జ్ఞానేశ్వర్, అర్చకులు సంతోష్‌శర్మ పాల్గొన్నారు.
- యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి)

అతివేగం ఆయువు తీసింది

మోతీనగర్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): అతివేగం...నిర్లక్ష్యం.. ఓ యువకుడి ప్రాణాన్ని బలితీసుకుంది. ఈ విషాద సంఘటన బుధవారం అర్ధరాత్రి మాదాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. బేగంపేటలో ఉంటున్న స్నేహితులైన వనతాదుప్ల అజయ్, శ్రీపాద శరత్, అందే అజయ్ ద్విచక్ర వాహనంపై అర్ధరాత్రి రెండు గంటల సమయంలో ఖానామెట్ వైపు నుంచి నోవాటెల్ వైపు అతివేగంగా వస్తూ ఎన్ఏసీ మెయిన్‌గేట్ సమీపంలోని ఓ రెస్టారెంట్ ముందున్న చెట్టును బలంగా ఢీకొన్నారు. బైక్ నడుపుతున్న అజయ్(27)కు బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. వెనుక కూర్చున్న శ్రీపాదశరత్, అజయ్‌కి తీవ్రగాయాలయ్యాయి. వారిని సమీపంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. శరత్ ఆరోగ్యం విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. మాదాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నారు.

అనిల్ యాదవ్‌కు ఎంపీ అవకాశంపై హర్షం

ఖైరతాబాద్, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): యూత్ కాంగ్రెస్ నాయకుడి స్థాయి నుంచి పార్టీకి ఎనలేని కృషి చేసిన సికింద్రాబాద్ డీసీసీ అధ్యక్షుడు ఎం.అనిల్‌కుమార్ యాదవ్‌ను రాజ్యసభకు నామినేట్ చేయడం పట్ల యువజన కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గురువారం అనిల్ నామినేషన్ వేయడంతో ఖైరతాబాద్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మంత్రి సచ్‌దేవ్ ఆధ్వర్యంలో టపాకాయలు కాల్చి మిఠాయిలు పంచి పెట్టారు.

మొదటి బెటాలియన్‌లో మెగా హెల్త్ క్యాంప్

యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): యూసుఫ్‌గూడ పోలీస్‌లైన్ మొదటి బెటాలియన్‌లో ఏఐజీ ఆస్పత్రి వైద్యబృందం మెగా హెల్త్ క్యాంప్‌ను నిర్వహించింది. గురువారం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన మొదటి బెటాలియన్ కమాండెంట్ పి.మురళీకృష్ణ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి జీవనశైలిలో ప్రతి ఒక్కరూ ఎప్పటికప్పుడు ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని, క్రమబద్ధంగా వైద్యపరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐజీ ఆస్పత్రి వైద్యులు సృజనాప్రియ, మేరుగు చందన, అభినవ్, తిరుపతిస్వామి, రఘు సామల, అదనపు కమాండెంట్ టి.నరేందర్ సింగ్, అసిస్టెంట్ కమాండెంట్‌లు కేపీ సత్యనారాయణ, బి.జవహర్‌లాల్, ఆర్ఐలు టి.ధర్మారావు, ఆర్.శంకర్, జాఫర్, సుధాకర్‌రెడ్డి, సత్యనారాయణ, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

'యూనియన్ ఆఫీసు ఉద్యోగులే వినియోగించాలి'

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి15 (ఆంధ్రజ్యోతి): వాటర్ వర్క్స్ ఎంప్లాయీస్ యూనియన్ గుర్తింపు సంఘానికి కేటాయించిన ఎస్ఆర్‌నగర్‌లోని వాటర్‌బోర్డు యూనియన్ కార్యాలయంలో ఇతరులు తిష్టవేశారని, ఉద్యోగులు, కార్మికులు వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని యూనియన్ అధ్యక్షులు రాజిరెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు మహ్మద్ జహంగీర్‌లు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం వాటర్‌బోర్డు సీజీఎం ఖాదర్, ఆరో డివిజన్ జీఎం హరిశంకర్‌లకు యూనియన్ నేతలు వినతిపత్రమిచ్చారు. వాటర్‌బోర్డు ఎండీకి, లేబర్ కమిషనర్ కార్యాలయల్లోనూ వినతి పత్రాలను అందజేశారు.

డీసీపీ ఉదయ్‌కుమార్ బాధ్యతల స్వీకరణ



ఇటీవల జరిగిన ఐపీఎస్ బదిలీల్లో హైదరాబాద్ సిటీ కమిషనరేట్ పరిధిలోని సౌత్‌వెస్టు జోన్ డీసీపీగా నియమితులైన ఉదయ్‌కుమార్ రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు.

నిమ్స్‌మేలో ప్లానింగ్ అండ్ ప్రమోషన్‌పై ప్రత్యేక శిక్షణ

యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): యూసుఫ్‌గూడలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ మైక్రోస్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజస్ (నిమ్స్‌మే)లో ఈనెల 19 నుంచి 23వతేదీ వరకు చిన్నతరహా పరిశ్రమల నిర్వహణ ప్లానింగ్ అండ్ ప్రమోషన్ అనే అంశంపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ఉంటుంది. ఈ కార్యక్రమంలో పరిశ్రమలకు చెందిన సాంకేతిక అంశాలతోపాటు నిర్వహణలో వచ్చే సవాళ్లు, వాటిని ఎలా అధిగమించాలి వంటి ఎన్నో రకాల అంశాలపై శిక్షణ ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఆసక్తి కలవారు నిమ్స్‌మే వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని కోరారు.

ఫుడ్ లైసెన్స్ రద్దు పేరుతో రూ.80 వేల మోసం

బంజారాహిల్స్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): ఫుడ్‌సేఫ్టీ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులమని ఆహార పదార్థాల వ్యాపారి నుంచి రూ.80,524 మోసానికి ఒడిగట్టారు సైబర్‌నేరగాళ్లు. బంజారాహిల్స్ రోడ్డు నెంబర్ 10కి చెందిన సయ్యద్ అబ్దుల్‌అలీ లేబర్‌ఫైన్ బేకింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. ఆయనకు పలు ప్రాంతాల్లో శాఖలు ఉన్నాయి. ఈనెల 11న ఆయనకు రంజిత్‌మాన్‌సింగ్ అనే వ్యక్తి నుంచి ఫోన్ వచ్చింది. 'నేను ఎఫ్ఎస్ఎస్ఏఐ నుంచి మాట్లాడుతున్నా. నీవు చేస్తున్న వ్యాపారాలపై ఫిర్యాదులు అందాయి. ఫోన్‌ను పై అధికారికి ట్రాన్స్‌ఫర్ చేస్తున్నా' అని చెప్పాడు. కొద్ది సేపటికి స్వప్న పాటిల్ అనే అధికారి లైన్‌లోకి వచ్చి వెంటనే రూ.80,524 చలానా వేశానని, వెంటనే డబ్బు చెల్లించాలని లేదంటే నోటీసులు, చట్టపరమైన చిక్కులు తప్పవని హెచ్చరించింది. కుమార్తె వివాహంలో హడావిడిగా ఉన్న అబ్దుల్‌అలీ జీ పే ద్వారా పలు దఫాలుగా డబ్బు చెల్లించాడు. ఈ మేరకు బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

న్యాయవాదికి బెదిరింపులు.. నలుగురిపై కేసు

యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): స్థలం విషయంలో తలదూర్చొద్దంటూ న్యాయవాదిని బెదిరించిన విషయంలో మధురానగర్ పోలీసులు నలుగురిపై కేసు నమోదు చేశారు. ఎల్లారెడ్డిగూడ సంజయ్‌గాంధీనగర్‌కు చెందిన జి.విక్రమ్‌యాదవ్ న్యాయవాది. సంజయ్‌గాంధీనగర్‌లో సంక్షేమ సంఘానికి చెందిన 500 చదరపు గజాల స్థలం కమ్యూనిటీ హాల్‌కు చెందినదిగా బస్తీవాసులు చెబుతున్నారు. ఇందులో 183 గజాల స్థలం తనదే అంటూ మరో వ్యక్తి ఆరోపిస్తున్నాడు. దీంతో స్థల వివాదం కోర్టులో ఉంది. ఇదే బస్తీకి చెందిన న్యాయవాది విక్రమ్‌యాదవ్‌ను ఈ స్థలం విషయంలో జోక్యం చేసుకోవద్దంటూ రితేష్, రూపేష్, మురళీధర్, విష్ణువర్ధన్ ఎల్లారెడ్డిగూడ ప్రాంతంలో ఆపి అసభ్య పదజాలంతో దూషించి చంపేస్తామని బెదిరించారు. విక్రమ్‌యాదవ్ ఫిర్యాదు మేరకు మధురానగర్ పోలీస్‌లు కేసు దర్యాప్తు చేస్తున్నారు..

మాకు డబుల్‌బెడ్ రూం ఇళ్లు ఇవ్వండి

యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): 'మాకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవ్వాలి' అని లబ్ధిదారులు డిమాండ్ చేశారు. రహ్మత్‌నగర్ డివిజన్ ఎస్పీఆర్‌హిల్స్ కమాలానగర్‌లో నిర్మించిన డబుల్‌బెడ్ రూమ్ ఇళ్ల వద్ద గురువారం లబ్ధిదారులు 'మాకు డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లు కేటాయించాలి' అని నిరసన తెలిపారు. తమ స్థలాలు తీసుకుని డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లు నిర్మించి కొందరికి ఇళ్లు ఇచ్చి మరికొందరికి అదిగో ఇస్తాం ఇదిగో ఇస్తాం అంటూ కాలయాపన చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల అనంతరం అందిస్తామని చెప్పిన వారు ప్రస్తుతం పట్టించుకోవటం లేదని, తమకు న్యాయంగా రావాల్సిన ఇళ్లను వెంటనే ఇవ్వాలని బాధిత మహిళలు ఆవేదన వ్యక్తం వ్యక్తం చేశారు.

స్ట్రీట్‌లైట్స్ మరమ్మతులకు ప్రణాళికలు : రొనాల్డ్ రోస్

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): వీధి దీపాల నిర్వహణలో ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని, సమస్యను సమర్థవంతంగా పరిష్కరించేందుకు ప్రణాళికలను సిద్ధం చేయాలని జీహెచ్‌ఎంసీ కమిషనర్ రొనాల్డ్ రోస్ ఏజెన్సీలను ఆదేశించారు. సీడీఎంఏ కార్యాలయంలో గురువారం ఈఈఎస్‌ఎల్ ఏజెన్సీ అధికారులతో వీధిదీపాల నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. వీధిదీపాల మరమ్మతులను వెంటనే చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వీధి దీపాల నిర్వహణలో ఆరోపణలు, ఫిర్యాదులు వస్తే ఉపేక్షించమని కమిషనర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏజెన్సీ ప్రతినిధులు ఇంజనీర్ చీఫ్ జియాఉద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య రంగంలో పెరగనున్న ఏఐ వినియోగం


జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న వక్తలు

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): రోగ నిర్ధారణ, చికిత్సల కోసం వైద్యరంగంలో కృత్రిమ మేధ (ఏఐ) వినియోగం నానాటికి పెరుగుతోందని ఏఐజీ ఆస్పత్రుల ఫౌండర్ చైర్మన్ డాక్టర్ డి.నాగేశ్వర్‌రెడ్డి అన్నారు. బయాలజీ, బయోటెక్నాలజీ, బయో ఇన్ఫర్మేటిక్స్ రంగంలో కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించడంలో భాగంగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ(హెచ్‌సీయూ)లో గురువారం ప్రారంభమైన బయో అన్వేషణ 2024 సదస్సుకు ఆయన హాజరై మాట్లాడారు. వైద్యరంగంలో ఏఐ వినియోగం కారణంగా రానున్న ఐదేళ్లలో పెను మార్పులు చోటు చేసుకుంటాయని తెలిపారు. కార్యక్రమంలో మినిస్ట్రీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ సెక్రటరీ డాక్టర్ రాజేష్ ఎస్ గోఖలే, వర్సిటీ వీసీ ప్రొఫెసర్ బీజేరావు, హెచ్‌సీయూ డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ హెడ్ ప్రొఫెసర్ జేఎస్ఎస్ ప్రకాష్‌తోపాటు, పరిశోధక విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

బసవతారకం ఆస్పత్రిలో 'యాక్ట్' క్లినిక్


'యాక్ట్' క్లినిక్‌ను ప్రారంభిస్తున్న డాక్టర్ పూర్ణ కుర్కురే తదితరులు

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): కేన్సర్ వ్యాధిని జయించిన సర్వైవర్స్ మున్ముందు ఇబ్బందులు ఎదుర్కోకుండా జీవితాన్ని సాఫీగా గడపడానికి యాక్ట్ (ఆఫ్టర్ కాంప్లిషన్ ఆఫ్ థెరపీ) క్లినిక్‌ను బసవతారకం ఇండో అమెరికన్ కేన్సర్ ఆస్పత్రి, రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇంటర్నేషనల్ చైల్డ్ హుడ్ కేన్సర్ డే సందర్భంగా గురువారం ఇండియన్ కేన్సర్ సొసైటీ జాయింట్ మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ పూర్ణ కుర్కురే ఈ క్లినిక్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైద్యరంగంలో ఆధునిక శాస్త్రీయ, సాంకేతిక విజ్ఞానం కారణంగా ఇప్పుడు కేన్సర్‌ను జయించిన వారి సంఖ్య పెరుగుతున్నదన్నారు. ఆస్పత్రి సీఈవో డాక్టర్ కె.కృష్ణయ్య మాట్లాడుతూ చికిత్స పూర్తి అయిన తర్వాత సాధారణ జీవనాన్ని సాగించడానికి అవసరమైన సలహాలు, సూచనలు, ఇతరత్రా ఇబ్బందులను దూరం చేయడానికి ఈ క్లినిక్ ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో సీనియర్ వైద్యులు ఎంవీటీ కృష్ణమోహన్, డాక్టర్ సెంథిల్ రాజప్ప, కల్పనా రఘునాథ్, వీరేంద్ర పాటిల్, పల్లవి తదితరులు పాల్గొన్నారు.

కాంటినెంటల్ ఆస్పత్రిలో..


సెమినార్‌లో పాల్గొన్న వైద్యులు

రాయదుర్గం, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): కేన్సర్ ఇమ్యూనో థెరపీ అపోహలను తొలగించడమే లక్ష్యంగా కాంటినెంటల్ ఆస్పత్రి పనిచేస్తుందని మెడికల్ ఆంకాలజిస్టు డాక్టర్ ఏవీఎస్ సురేష్ తెలిపారు. గచ్చిబౌలిలోని కాంటినెంటల్ ఆస్పత్రిలో గురువారం ఇమ్యూనో ఆంకాలజీలో అడ్వాన్స్ ఇంటరాక్టివ్ సెషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా మసాచ్‌సెట్స్ జనరల్ ఆస్పత్రి కేన్సర్ సెంటర్ క్లినికల్ డైరెక్టర్, హార్వర్డ్ మెడికల్ స్కూల్‌లో ప్రొఫెసర్ డాక్టర్ కీత్‌ఫ్లాహెర్టీ మాట్లాడుతూ మిలనామ చికిత్స గురించి వివరించారు. ఈ సెమినార్‌లో ఇమ్యూనో థెరపీలో, క్లినికల్ డెవలప్‌మెంట్‌లో గుర్తింపు పొందిన డాక్టర్ రమీఇబ్రహీం, సీనియర్ అంకాలజిస్టు డాక్టర్ జగన్నాథ్, డాక్టర్ గురు ఎన్ రెడ్డి విశిష్ట పాల్గొన్నారు.

చిన్నారులపై లైంగిక వేధింపుల చిత్రాలు...

- సోషల్ మీడియాలో వైరల్ చేసిన యువకుడి అరెస్ట్


నిందితుడు జెమ్‌షెడ్

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): చిన్నారులపై లైంగికదాడులకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు, ఇతర నిషేధిత సమాచారాన్ని ఫేస్‌బుక్, ఇతర సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్న వ్యక్తిని సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. సిటీ క్రైమ్స్ అండ్ సిట్ జాయింట్ సీపీ ఏవీ.రంగనాథ్ వివరాలు వెల్లడించారు. పశ్చిమబెంగాల్‌కు చెందిన ఎస్‌కె.జమ్‌షెడ్ చిన్నారులపై లైంగిక దాడులకు సంబంధించిన సమాచారాన్ని సోషల్ మీడియాలో వ్యాప్తి చేస్తున్నట్లు సీఐడీ పోలీసులు గుర్తించారని తెలిపారు. తన పర్యవేక్షణలో డీసీపీ కవిత, ఏసీపీ శివమారుతి, ఇన్‌స్పెక్టర్ నరేష్ బృందం సాంకేతిక ఆధారాలు సేకరించి నిందితుడ్ని గుర్తించినట్టు తెలిపారు. పోలీస్ బృందం పశ్చిమబెంగాల్‌కు వెళ్లి నిందితుడ్ని అదుపులోకి తీసుకున్నట్టు చెప్పారు.

10 శాతం కమీషన్‌పై..
సైబర్ నేరగాళ్లకు బ్యాంకు అకౌంట్లు..

- చెన్నైకి చెందిన సైబర్ కిలేడీ ఆటకట్టించిన పోలీసులు

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 15(ఆంధ్రజ్యోతి): 10 శాతం కమీషన్ తీసుకుంటూ.. సైబర్ నేరగాళ్లకు బ్యాంకు ఖాతాలు సమకూర్చుతూ.. అమాయకులను మోసం చేస్తున్న సైబర్ కిలేడీని సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. సైబర్ క్రైమ్ జాయింట్ సీపీ తెలిపిన వివరాల ప్రకారం.. నగరానికి చెందిన బాధితుడు సైబర్ నేరగాళ్ల వలకు చిక్కి ఇన్వెస్ట్‌మెంట్ పేరుతో రూ. 5.84లక్షలు పోగొట్టుకున్నాడు. దాంతో సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. రంగంలోకి దిగిన ఇన్‌స్పెక్టర్ నరేష్ టీమ్.. టెక్నికల్ ఎవిడెన్స్ సేకరించగా.. చెన్నైకి చెందిన ఒక బ్యాంకు ఖాతాలో బాధితుని డబ్బు జమయినట్లు గుర్తించారు. చెన్నైకి వెళ్లిన టీమ్ బ్యాంకు ఖాతా ఉన్న అడ్రస్‌లో ఆరా తీయగా.. సైబర్ నేరగాళ్లతో చేతులు కలిపిన ఒక మహిళ తన పేరుతో బ్యాంకు ఖాతాలు తీసి 10 శాతం కమీషన్‌తో సైబర్ నేరగాళ్లకు అద్దెకు ఇస్తున్నట్లు తెలిసింది. టెలీగ్రామ్‌లో పరిచయం అయిన ఒక మహిళ ఆదేశాలతో ఇలాంటి మోసపూరితమైన పనులు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించి ఆమెను అరెస్టు చేసి నగరానికి తీసుకొచ్చి కటకటాల్లోకి నెట్టారు.

సమతామూర్తి చిట్‌ఫండ్ కేసులో కీలక సూత్రధారి అరెస్ట్

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): చిట్టీల పేరుతో ప్రజలను మోసం చేసిన సమతామూర్తి చిట్‌ఫండ్ కేసులో కీలక నిందితుడు సంస్థ అదనపు డైరెక్టర్ క్యాతం గణేష్(44)ను సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగం అధికారులు అరెస్ట్ చేశారు. ఇల్పుల శ్రీనివాస్, అతడి కుమారుడు రాకేష్ వర్మ సమతామూర్తి చిట్‌ఫండ్‌ను ప్రారంభించారు. గతంలో చిట్‌ఫండ్ మోసాలు చేసిన క్యాతం గణేష్ అదనపు డైరెక్టర్‌గా ఇందులో చేరాడు. మోసపూరిత వాగ్దానాలతో 110మంది నుంచి రూ. 1.30 కోట్లు వసూలు చేసి బోర్డు తిప్పేశారు. వీరిపై పలువురు ఫిర్యాదు చేయడంతో విచారణ చేపట్టిన సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగం అధికారులు క్యాతం గణేష్‌ను గురువారం అరెస్ట్ చేశారు.

భూ వివాదం.. లాయర్, ఎమ్మెల్యేపై కేసు

(3వ పేజీ తరువాయి)

మ్యానేజ్ చేయాలని, అందుకు రూ. 10కోట్ల వరకు ఖర్చు అవుతుందని నమ్మబలికాడు. దాంతో సంఘం సభ్యులంతా డబ్బులు పోగేసి రూ. 7 కోట్లు వెంకటరమణకు ఇచ్చారు. ఇక మనం కేసు గెలిచినట్లేనని, మీరు స్వీట్లు పంచుకోవడానికి సిద్ధంగా ఉండాలని బాధితులను నమ్మించాడు. కానీ, అడ్వొకేట్ ఏనాడూ కేసును సీరియస్‌గా తీసుకోలేదు. అనుమానంతో అడ్వొకేట్ తీరుపై ఆరా తీయగా, ప్రత్యర్థుల నుంచి రూ.25 కోట్లు తీసుకొని వారికి సహకరిస్తున్నట్లు బాధితులు గుర్తించారు. తమ డబ్బు తిరిగి ఇవ్వాలని అతడిపై ఒత్తిడి చేశారు. రూ. కోటి తిరిగి ఇచ్చిన వెంకటరమణ మిగిలిన డబ్బులు ఇవ్వకుండా వారిని వేధిస్తున్నాడు. మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాలను సంప్రదించి సంఘం నాయకుల నుంచి తనను బయటపడేయాలని మొరపెట్టుకున్నాడు. ఎమ్మెల్యే, అయన అనుచరులు సంఘం నాయకులపై బెదిరింపులకు పాల్పడుతున్నారు. దాంతో వేదుల వెంకటరమణ, ఎమ్మెల్యే బలాల నుంచి తమ సంఘానికి, తమ కుటుంబాలకు ప్రాణహాని ఉందని బాధితులు సీసీఎస్ పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు న్యాయవాది, మలక్‌పేట ఎమ్మెల్యేపై కేసు నమోదు చేశారు.

మూడు రోజులకే కుంగిన మ్యాన్‌హోళ్లు


సాయినగర్‌లో మ్యాన్‌హోల్ దుస్థితి


సాయినగర్ ఇంటి నెంబర్ 778/బి వద్ద కుంగిన మ్యాన్‌హోల్

- ఇబ్బందులు పడుతున్న ప్రజలు

అడ్డగుట్ట, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): వేసిన మూడు రోజులకే మ్యాన్‌హోళ్లు కుంగిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సికింద్రాబాద్ అడ్డగుట్ట డివిజన్ తుకారాంగేట్ రియో పాయింట్ హోటల్ వెనుక వైపు వారం రోజుల క్రితం మ్యాన్‌హోల్ కొత్తగా ఏర్పాటు చేశారు. కాంట్రాక్టర్ నాసిరకం సిమెంట్ వాడడంతో వేసిన మూడు రోజులకే మ్యాన్‌హోల్ లోపలికి కుంగిపోయి ప్రమాదకరంగా మారిందని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. సాయినగర్‌లోని ఇంటి నెంబర్ 10-5-778/బి వద్ద మ్యాన్‌హోల్ కుంగిపోవడంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. ఆజాద్‌చంద్రశేఖర్‌నగర్‌లో ఇదే పరిస్థితి నెలకొంది. అడ్డగుట్ట కమ్యూనిటీహాలు లోహియానగర్, వెంకట్‌నగర్, శాస్త్రీనగర్ వంటి ఏరియాలో మ్యాన్‌హోళ్లు కుంగిపోయాయి. మరమ్మతులు చేసేందుకు కాంట్రాక్టర్ ముందుకు రావడంలేదన్న విమర్శలు వస్తున్నాయి.

రైళ్లల్లో పోగొట్టుకున్న 150 సెల్‌ఫోన్ల స్వాధీనం

- బాధితులకు సెల్‌ఫోన్లు అందజేసిన రైల్వే అదనపు డీజీపీ మహేష్ భగవత్, రైల్వే ఎస్పీ సలీమా


సెల్‌ఫోన్లను పరిశీలిస్తున్న రైల్వే అదనపు డీజీపీ మహేష్ భగవత్, రైల్వే ఎస్పీ సలీమా

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ రైల్వే ఎస్పీ పరిధిలోని జోన్ పరిధిలో రైళ్లలో ప్రయాణికులు పోగొట్టుకున్న 150 సెల్‌ఫోన్లను రైల్వే అదనపు డీజీపీ మహేష్ భగవత్, రైల్వే ఎస్పీ సలీమాలు బాధితులకు అందజేశారు. సికింద్రాబాద్ రైల్వే ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీజీపీ మాట్లాడుతూ సికింద్రాబాద్ జోన్ పరిధిలోని కాజీపేట్, నాంపల్లి, కాచిగూడ సికింద్రాబాద్ జోన్ పరిధిలో రైళ్లలో ప్రయాణిస్తున్న ప్రయాణికుల సెల్‌ఫోన్లు పోగొట్టుకోవడం, చోరీలకు గురి కావడంపై బాధితులు ఆయా జీఆర్‌పీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో తాము సీఈఐఆర్ పోర్టల్‌లో రిజిస్టర్ చేయించి తద్వార సెల్‌ఫోన్లు ఎవరెవరు ఎత్తుకెళ్లారు, పోగొట్టుకున్న సెల్‌ఫోన్లు ఎవరు ఉపయోగిస్తున్నారు, ఇలా వివిధ కోణంలో దర్యాప్తు ప్రారంభించామన్నారు. కేవలం నెల రోజుల్లోనే 150 సెల్‌ఫోన్లను వివిధ రాష్ట్రాలతో పాటు సికింద్రాబాద్ పరిధిలో పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను రికవరీ చేశామన్నారు. మీడియా సమావేశంలో సికింద్రాబాద్ రైల్వే సీఐ సాయి ఈశ్వర్‌గౌడ్, కాచిగూడ సీఐ ఎల్లప్ప, ఐటీ ప్రత్యేక టీం ఎస్ఐ కుమార్, ఎస్ఐ మాజీద్ పాల్గొన్నారు.

రైళ్లల్లో జాగ్రత్తగా ఉండాలి : డీజీపీ

రైళ్లలో ప్రయాణం చేసే సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు మీ వద్దకు వచ్చి ఇతర రాష్ట్రాల నుంచి వచ్చామని అందుకు ఊరికి వెళ్లేందుకు రైలు చార్జీలు లేవని నమ్మబలుకుతూ తన ఫోన్ వెయ్యి రూపాయలకు విక్రయిస్తానంటూ చాలా మంది నమ్మబలుకుతున్నారన్నారు. అయితే ఈ సెల్‌ఫోన్లు దొంగతనం చేసిన ఫోన్లని గుర్తు చేశారు. అయ్యో పాపం అని మీ వద్ద ఉన్న డబ్బుతో ఇలాంటి ఫోన్‌లను కొనడం వంటివి చేయకూడదని, నమ్మించిమోసం చేస్తారన్నారు. ఒక వేళ మీరు కొనుగోలు చేసిన ఫోన్ వినియోగిస్తే రైల్వే పోలీసులు మీకు ఫోన్ చేస్తారని మీరు కొన్నది దొంగ ఫోన్‌నని చెబుతూ ఆ ఫోన్ తెచ్చిస్తే సరిపోతుంది లేదంటే కేసు నమోదు చేస్తామని సూచనలు ఇస్తూ ఇలా కేరళ-5, ఉత్తర ప్రదేశ్-4, మహారాష్ట్ర -13, కర్నాటక -11, మధ్యప్రదేశ్ -8, బీహార్-6, తమిళనాడు -7, తో పాటు ఏపీ-38, తెలంగాణ -58 సెల్‌ఫోన్లు రైళ్లలో దొంగలించబడ్డాయని, వీటిని మర్యాద పూర్వకంగా వ్యవహరించి 150 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నామన్నారు.

ప్రయాణంలో అప్రమత్తంగా ఉండాలి

- కుమార్, రైల్వే ఐటీ నిపుణులు

రైళ్లలో ప్రయాణం చేసే సమయంలో మీ సెల్‌పోయిందని తెలిస్తే వెంటనే సీఈఐఆర్ పోర్టల్‌లో వెంటనే నమోదు చేసుకోవాలి. లేదంటే మీ సేవలో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

సెల్‌ఫోన్ దొంగిలించిన వ్యక్తి మరొకరికి విక్రయించడంతో ఆ ఫోన్ కొత్త సిమ్ వేసుకున్నట్లైతే వెంటనే సీఈఐఆర్ వెబ్‌సైట్‌తో పాటు బాధితుడికి (ఆల్టర్నెట్ నెంబర్)కు మెస్సేజ్ వస్తుంది. వెంటనే ట్రేస్ చేసి పట్టుకుంటామని చెప్పారు. ఎవరైనా సరే రైళ్లలో ప్రయాణం చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలి.

కానిస్టేబుళ్లకు రివార్డులు

బాధితులు పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను రికవరీ చేయడంలో మంచి నైపుణ్యం చూపిన సికింద్రాబాద్, కాచిగూడ, నాంపల్లి, కాజీపేట రైల్వే కానిస్టేబుళ్లకు రైల్వే డీజీపీ మహేష్ భగవత్ చేతుల మీదుగా నగదు రివార్డులను అందజేశారు. తెలంగాణతో పాటు వివిధ రాష్ట్రాలకు వెళ్లి సెల్‌ఫోన్లను రికవరీ చేసిన కానిస్టేబుళ్లను డీజీపీ, ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

దేశవ్యాప్త బంద్‌ను జయప్రదం చేయండి


మైలార్‌గడ్డ వద్ద ప్రదర్శనలో కొమురెల్లి బాబు తదితరులు

చిలకలగూడ, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): కార్మికుల హక్కులను పరిరక్షించాలని శుక్రవారం తలపెట్టిన దేశవ్యాప్త, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని ఆటోయూనియన్ నగర అధ్యక్షుడు కొమురెల్లి బాబు పిలుపునిచ్చారు. మైలార్‌గడ్డ ఆటోస్టాండ్ వద్ద నిర్వహించిన ప్రదర్శనలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన హిట్ అండ్ రన్ చట్టం రద్దు చేయాలని డిమాండ్‌తో శుక్రవారం ఆటోల బంద్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బంద్‌లో ఆటోడ్రైవర్లు అందరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు జె.రాములు, లక్ష్మణ్, రమేశ్, అంజనేయులు, శివకుమార్, రవి, యాదగిరి పాలొన్నారు.

దివ్యాంగురాలికి వీల్‌చైర్ సాయం

అడ్డగుట్ట, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): ఆపదలో ఉండే వాళ్లను తమ సంస్థ ఆదుకుంటుందని సెవెన్ రేస్ ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ సారా అన్నారు.

అడ్డగుట్టకు చెందిన 13 ఏళ్ల జెర్సీ పుట్టుకతోనే దివ్యాంగురాలు, నడిచేందుకు ఇబ్బందులు పడుతున్న చిన్నారికి సెవెన్‌రేస్ ఫౌండేషన్ సంస్థ ద్వారా వీల్ చైర్, కావాల్సిన వస్తువులు ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో కళాజ్యోతి, సరిత తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి


సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో సేవాలాల్ లంబాడ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు

మారేడ్‌పల్లి, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ గిరిజన సంక్షేమశాఖ పర్యవేక్షణలో మహేంద్రహిల్స్‌లో గురువారం సేవాలాల్ లంబాడ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీరామ్‌నాయక్, కమిటీ సభ్యులు సేవాలాల్‌మహారాజ్ చిత్రపటానికి పూలమాలవేసి పూజలు నిర్వహించా రు. అంతకుముందు భక్తులు గుడిలోని భవాని అమ్మవారికి పూజలు నిర్వహించా రు. అనంతరం మహిళా భక్తులకు చీరలు పంపిణీ చేశారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. లంబాడి మహిళా భక్తులు ఆటపాటలతో సందడి చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ గిరిజనాభివృద్ధి శాఖ అధికారులు పి.పద్మజ, డి.నర్సింగరావు, సభ్యులు ఎం.కృష్ణ, పి.లక్ష్మణ్, శాంతమ్మ, మాన్యమ్మ, సునీత పాల్గొన్నారు.

మానసిక ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం

అడ్డగుట్ట, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): మానసిక ఆరోగ్యంపై ప్రతి ఒక్కరికీ ప్రత్యేక శ్రద్ధ అవసరం అని దివ్యదిశ స్వచ్ఛంద సంస్థ కో-ఆర్డినేటర్ దీపక్‌కుమార్ రాథోడ్ సూచించారు. బుధవారం అడ్డగుట్ట శాస్త్రినగర్‌లోని రుద్రవీణా మహిళా సంఘం వ్యవస్థాపక అధ్యక్షురాలు శోభ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎం. వపర్ కార్యక్రమంలో భాగంగా నా మానసిక ఆరోగ్యం దానికి నా ఆరోగ్యం పై బస్తీవాసులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో 42 మంది పాల్గొనగా 8 మంది బాలికలకు అవగాహన కల్పించామన్నారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు ప్రియాంక, పద్మపూజ పాల్గొన్నారు.

నేడు రథసప్తమి వేడుకలు

బౌద్ధనగర్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): శ్రీనివాసనగర్ కాలనీలో శ్రీగిరి ప్రస న్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో రథసప్తమి పర్వదినం పురస్కరించుకుని శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నామని ఆలయ చైర్మన్ బసవరాజు శ్రీనివాస్, ఆలయ కార్యనిర్వహణాధికారి రాజేష్‌కుమార్ తెలిపారు.


విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో ప్రధానార్చకులు వెంకటరమణాచార్యులు

వైభవంగా విగ్రహాల పునఃప్రతిష్ఠ

మారేడ్‌పల్లి, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): వెస్ట్ మారేడ్‌పల్లి లేపాక్షీ కాలనీలోని సాయిబాబా ఆలయంలో గురువారం లక్ష్మీగణపతి, దత్తాత్రేయస్వామి, సంతోషిమాత విగ్రహ పునఃప్రతిష్ఠ అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ ప్రధానార్చకులు వెంకటరమణాచార్యులు మూడు రోజుల పాటు హోమం, జపం, జలదివాస, ధాన్య దివాస, క్షయదివాస, పూర్ణాహుతి, కుంకుమార్చన వంటి కార్యక్రమాలతో పాటు హరిణితో అగ్నిమథనం వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్పొరేటర్ కొంతం దీపిక, దాతలు పామర్తి శ్రీనివాస్, అరుణ్ అగ్రవాల్, సాయిబాబా ఆలయ కమిటీ ప్రెసిడెంట్ శివప్రసాద్, కమిటీ సభ్యులు పూజలు నిర్వహించారు.

సికింద్రాబాద్ జిల్లా కోసం ఉద్యమిస్తాం

- లష్కర్ సాధన సమితి అధ్యక్షుడు పవన్‌కుమార్‌గౌడ్



బౌద్ధనగర్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ ప్రత్యేక జిల్లా కోసం ఉద్యమిస్తామని లష్కర్ సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్‌కుమార్‌గౌడ్ అన్నారు. గురువారం సీతాఫల్‌మండి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పవన్‌కుమార్‌గౌడ్ మాట్లాడారు. సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో ఉన్న సికింద్రాబాద్, సనత్‌నగర్, ముషీరాబాద్, అంబర్‌పేట్, ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, నాంపల్లి ఏడు నియోజకవర్గాలను కలిపి సికింద్రాబాద్ జిల్లా చేయాలనే లక్ష్యంతో లష్కర్ సాధన సమితి సంస్థను ప్రారంభించామని తెలిపారు. లష్కర్‌సాధన సమితి ద్వారా సికింద్రాబాద్ జిల్లాను సాధిస్తామనే నమ్మకముందన్నారు. ఈ సాధన సమితిలో ప్రధాన కార్యదర్శి సాదం బాలరాజుయాదవ్‌తో పాటు పదకొండుమంది సభ్యులుంటారని, లష్కరసాధన సమితిపేరున రిజిస్ట్రేషన్ చేయించామన్నారు. త్వరలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు అన్నిపార్టీల నాయకులను కలిసి వినతిపత్రాలను సమర్పిస్తామన్నారు. సికింద్రాబాద్ ప్రత్యేక జిల్లా సాధించే వరకు పోరాటాలు చేస్తామని తెలిపారు. సమావేశంలో నాయకులు శైలేందర్, మిట్టపల్లి బాబురావు, అశోక్, రవీంద్రసాగర్, అజీజ్, కృష్ణ, సునీల్, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

బీజేపీనేతకు కిషన్‌రెడ్డి పరామర్శ

పద్మారావునగర్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): బన్సీలాల్‌పేట డివిజన్‌కు చెందిన బీజేపీ నాయకుడు వై.శ్రీనివాస్, వై.సురేష్‌లను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి గురువారం పరామర్శించారు. సీసీ నగర్‌కు చెందిన వై.శ్రీనివాస్, వై.సురేష్‌ల మాతృమూర్తి రాజమణి ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న కిషన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు బి.శ్యాంసుందర్‌గౌడ్, పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి టి.రాజశేఖర్‌రెడ్డితో కలిసి వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.



అథ్లెట్లను సత్కరిస్తున్న ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి

మాస్టర్ అథ్లెట్లకు సత్కారం

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్‌లో పతకాలు నెగ్గిన వెటరన్ క్రీడాకారులను రాష్ట్ర ఫెన్సింగ్ సంఘం అధ్యక్షుడు, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి ఘనంగా సత్కరించారు. గచ్చిబౌలిలో కిందటి వారం జరిగిన ఈ పోటీల్లో నగరానికి చెందిన పలువురు క్రీడాకారులు పతకాలు గెలిచారు. గురువారం బోయిన్‌పల్లిలోని తన క్యాంప్ కార్యాలయానికి విచ్చేసిన వీరందరిని రాజశేఖర్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ వయసులో ఇంత ఉత్సాహంగా పోటీల్లో పాల్గొనడం గొప్ప విషయమని వారందరిని ప్రశంసించారు. జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ వర్కింగ్ ప్రెసిడెంట్ మర్రి లక్ష్మణ్ రెడ్డి పాల్గొన్నారు.


అధికారులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ సామల హేమ

మహ్మద్‌గూడలో కార్పొరేటర్ పర్యటన

బౌద్ధనగర్, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): సీతాఫల్‌మండి డివిజన్ మహ్మద్‌గూడలో గురువారం స్థానిక కార్పొరేటర్ సామల హేమ అధికారులతో కలిసి పర్యటించారు. స్థానిక ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సివరేజీ ఓవర్‌ఫ్లో లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కార్పొరేటర్‌కు ఫిర్యాదు చేశారు. సమస్యలను పరిష్కరిస్తానని కార్పొరేటర్ తెలిపారు. కార్యక్రమంలో జలమండలి మేనేజర్ నవ్య, జీహెచ్‌ఎంసీ ఏఈ కౌశిక్, బీఆర్‌ఎస్ నాయకులు కరాటే రాజు, జాకీర్ పాల్గొన్నారు.


అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న రామకృష్ణ, భానుక మల్లికార్జున్

బీజేపీ అభ్యర్థిగా అన్ని అర్హతలున్నాయి : రామకృష్ణ

బోయినపల్లి, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థిగా బీజేపీ తరపున పోటీ చేయడానికి తనకు అన్ని అర్హతలున్నాయని పార్టీ అధిష్ఠానం అవకాశం కల్పిస్తే ఎంపీగా గెలిచి ప్రజలకు సేవచేస్తానని కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ తెలిపారు. కంటోన్మెంట్ పరిధిలోని ఆరవ వార్డులో కార్తీక్ ఎన్‌క్లేవ్‌లో పదిహేను లక్షల రూపాయలతో చేపడుతున్న రోడ్డు నిర్మాణపనులను బీజేపీ నాయకుడు భానుక మల్లికార్జున్‌తో కలిసి రామకృష్ణ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ తాను ఇరవై సంవత్సరాలుగా ప్రజలకు సేవలందిస్తున్నానని, ప్రజలకు తానేంటో తెలుసన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసి గెలవడానికి తనకు అన్ని అర్హతలున్నాయని గెలిసే సత్తా ఉందన్నారు. కార్యక్రమంలో నాయకులు వాణి, సురేష్, శ్రీనివాస్, కిషోర్, రాజేష్, ఎస్పీ జైన్, శ్రీనివాస్‌రెడ్డి, అజయ్ పాల్గొన్నారు.

యూనియన్ ఆఫీసును ఉద్యోగులే వినియోగించాలి

- వాటర్‌బోర్డు ఎండీ, ఇతర అధికారులకు వినతి

హైదరాబాద్ సిటీ : వాటర్ వర్క్స్ ఎంప్లాయిస్ యూనియన్ గుర్తింపు సంఘానికి కేటాయించిన ఎస్‌ఆర్‌నగర్‌లోని వాటర్‌బోర్డు యూనియన్ కార్యాలయంలో ఇతరులు తిష్టవేశారని, ఉద్యోగులు, కార్మికులు వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని యూనియన్ అధ్యక్షుడు రాజిరెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడు మహ్మద్ జహంగీర్‌లు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం వాటర్ బోర్డు సీజీఎం ఖాదర్, ఆరో డివిజన్ జీఎం హరిశంకర్‌లకు యూనియన్ నేతలు వినతిపత్రం ఇచ్చారు. వాటర్‌బోర్డు ఎండీకి, లేబర్ కమిషనర్ కార్యాలయాల్లోనూ వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి, జహంగీర్‌లు మాట్లాడుతూ వాటర్‌బోర్డు ఉద్యోగుల, కార్మికులు గాకుండా సంబంధం లేని వ్యక్తులు యూనియన్ గుర్తింపు సంఘం కార్యాలయంలో తిష్టవేశారని, దాంతో ఉద్యోగులు, కార్మికులకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలిపారు. వాటర్‌బోర్డుకు సంబంధం లేని వ్యక్తుల వల్ల శాంతిభద్రతలకు విఘాతం కలిగే ప్రమాదముందని, సంబంధిత వ్యక్తులను గుర్తించి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అధికారులను కోరారు.

సినిమాటోగ్రాఫర్ సెంథిల్ కుమార్ భార్య మృతి

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 15 (ఆంధ్రజ్యోతి): సినిమాటోగ్రాఫర్ సెంథిల్ కుమార్ భార్య రూహి గురువారం మృతిచెందారు. అనారోగ్యంతో ఉన్న ఆమెను జనవరి 27న సికింద్రాబాద్‌లోని కిమ్స్ ఆస్పత్రిలో చేర్పించారు. ఆమె పరిస్థితి విషమించడంతో మృతిచెందినట్లు ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. మల్టీఫూల్‌ఆర్గాన్ ఫెయిల్‌తో ఆమె తుదిశ్వాస విడిచారు. రూహి వృత్తి రీత్యా యోగా శిక్షకురాలు.